నెల్లూరు ప్రజానికానికి గుడ్ న్యూస్

- గూడూరు నియోజకవర్గంతో పాటు కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలు నెల్లూరులోనే
- జిల్లా ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న చంద్రబాబునాయుడికి, ప్రభుత్వానికి ప్రజలు రుణపడి ఉంటారు
- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త –వైద్యం కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించడంతో పాటు గూడూరు నియోజకవర్గాన్ని కూడా కలపాలనే కూటమి ప్రభుత్వ ఆలోచనను స్వాగతిస్తున్నాం. ఈ నిర్ణయం గూడూరు ప్రజలు, ఎమ్మెల్యే సునీల్ కుమార్‌తో పాటు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజలందరిలోనూ ఆనందం నింపే విషయం. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబునా యుడుకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి నుంచి ప్రజల నుంచి వస్తున్న వినతులను, వారి అభిప్రాయాన్ని కూటమి ప్రభుత్వం గౌరవిం చినట్లయింది. 2024 ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునా యుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ బాబు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చినట్లయింది. వైసీపీ పాలనలో జరిగిన అస్తవ్యస్త విభజనతో నెల్లూరు ప్రజలు శ్రీసిటీ, షార్, పులికాట్ సరస్సు, మేనకూరు సెజ్, వెంకటరగిరి, పోలేరమ్మ, సూళ్లూరుపేట చెంగాళమ్మ దేవస్థానాలను కోల్పోయారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కందుకూరును ప్రకాశం జిల్లాలో కలుపుతుండడంతో రామాయపట్నం పోర్టును కూడా కోల్పోతున్నాం. ఇలాంటి తరుణంలో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపడంతో పాటు మూడు మండలాలను ఇక్కడే కొనసాగించాలనే నిర్ణయం తీవ్ర టెన్షన్‌లో ఉన్న ప్రజానీకానికి బిగ్ రిలీఫ్. కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి జిల్లా ప్రజలందరూ రుణపడిఉంటారని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.

నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్‌రెడ్డికి పీఎంపీల ఆత్మీయ సత్కారం

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త –వైద్యం పీఎంపీలతో గత 25 సంవత్సరాలుగా మమేకమై వారి వృత్తి పరిరక్షణ కొరకు, వైద్య విజ్ఞానం పొందించే తరగతులు నిర్వహించడం, ఎన్నో వేల ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం ద్వారా పీఎంపీల ఆత్మీయ బంధువుగా భాస్కర్‌రెడ్డి కృషికి ముఖ్య అతిథుల సారధ్యంలో పీఎంపీలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఎంపీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, న్యాయ సలహాదారు పి.రమాదేవి, శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎన్.ప్రసాద్, యు.రాందాస్, ఎన్.మాలిని, పీవీ రమణయ్య, ఓ.మస్తానయ్య, కే.వెంకటేశ్వర్లు, యు.శేఖర్, సి.సాయి మురళి, జిల్లాలోని 300 మంది పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

19 వ రోజు రిలే నిరాహారదీక్షలో కలువాయి సేవ్ నిరసన కారులు

కలువాయి డిసెంబర్ 27ప్రభాతవార్త కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుకుంటు కలువాయి మండల ప్రజలు శనివారం బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన రిలేనిరాహారదీక్ష 19వ రోజుకి చేరింది. నిరసన కారులు తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు అంటు సేవ్ కలువాయి నినాదాలు చేస్తు కలువాయి మండల టివి మెకానిక్స్ తోపాటు నీటి సంఘం నాయకులు నిరాహారదీక్షలో పాల్గొనగా అన్ని వర్గాల ప్రజలు వారికి సంఘీ బావం తెలిపారు.

ఇంజనీరింగ్ అధికారులతో ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ సమీక్ష

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వ ర్యంలో ఇంజనీరింగ్ విభాగం అధికారుల సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమా వేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ , మున్సిపల్ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్ రావు, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థను రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు అత్యాధునిక సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించనున్నారని తెలిపారు. "ఇన్ సర్కిల్" వెబ్సైట్ ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించే విధంగా ఆ వెబ్సైట్ ద్వారా మానిటరింగ్ వ్యవస్థను అభివృద్ధి చేశారని తెలిపారు.అభివృద్ధి పనులలో జాప్యం జరగకుండా, నిర్దేశించిన సమయానికి పూర్తి అయ్యేలా, నాణ్యమైన నిర్మాణ పనులను చేపట్టేలా, నగరవ్యాప్తంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం వంటి తదితర అంశాలను మంత్రి ఏ ప్రాంతం నుంచైనా నిరంతరం పర్యవేక్షించేందుకు రూపొందించిన ఆ వెబ్సైట్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని మేయర్ వివరించారు. నెల్లూరు నగరపాలక సంస్థతో పాటు రాష్ట్రంలోని ఇతర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు సంబంధించిన అభివృద్ధి పనుల వివరాలను కూడా ఎప్పటికప్పుడు ఆ వెబ్సైట్ ద్వారా మంత్రి పర్యవేక్షిస్తూ ఉంటారని, అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు మంత్రి వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం అందరికీ ఆదర్శనీయమని మేయర్ ప్రశంసించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈ.ఈ గిరిధర్, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ.లు రహంతు జానీ, అనిల్ కుమార్, డి.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

కోనలో పెంచలస్వామి అన్న ప్రసాదానికి రూ. 1 లక్ష విరాళం

రాపూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనాసింహ స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి స్వామి వారి భక్తులు రూ. 1 లక్ష విరాళాన్ని శనివారం ఆందజేశారు. నెల్లూరులోని అల్లీపురంకు చెందిన స్వామి వారి భక్తులు కోమ్మూరు గిరిధర్, మాధవిలు కోనకు చేరుకోని ముందుగా స్వామి వారి దర్శనం చేసుకోని స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి అన్న ప్రసాదానికి రూ. 1 లక్ష విరాళాన్ని ఆలయ అర్చకుల ద్వారా దేవస్థాన సిబ్బందికి ఆందజేశారు. సిబ్బంది నరసింహా, వెంకట సుబ్బయ్య, పెంచల స్వామి, దేవస్థాన సిబ్బంది వున్నారు.

నేడు మంత్రి ఆనం పర్యటన

చేజర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త చేజర్ల మండలంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం పర్యటించనున్నారు. తొలుత మాముడూరులో కిమ్స్ హాస్పటల్ పౌండేషన్ ఆధ్వర్యంలో అందులకు నిర్వహించే మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తారు. అనంతరం నియోజకర్గం పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మొబైల్ పోన్లు పంపీణి చేస్తారు. మామూడు గ్రామ పంచాయితీలో నడిగడ్డ అగ్రహారంలో 60 లక్షలతో నిర్మించనున్న సిమెంట్‌రోడ్డు పనులను శంకుస్థాపన చేస్తారు. మండల టిడిపినాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఇంటి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త సేకరణలో ప్రజలలో అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 27, ప్రభాతవార్త సచివాలయ సానిటరీ సిబ్బంది ప్రజలలో మరింత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. శనివారం స్థానిక పాత మునిసిపల్ కార్యాలయంలో దోర్నాల వీధి (41/1), మేక్లీన్స్ రోడ్ (42/1), చిన్నబజర్ (48/3) మరియు టెంకాయల వీధి (52/3) సచివాలయ సిబ్బందితో హౌస్ హోల్డ్ సర్వే, సిబ్బంది విధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయములో అన్ని రిజిస్టర్లు విధిగా ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయ నియమ నిబందనల ప్రకారం నిర్వహించి, పాటించాలని అన్నారు. సిబ్బంది నిర్వహిస్తున్న పలు రిజిస్టర్లను పరిశీలించారు. సమాచార హక్కు చట్టం 2005 అమలుపై రిజిస్టర్‌ను నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఇంటింటి సర్వే ఎలా చేస్తున్నారని సంబందిత సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్లానింగ్ సెక్రెటరి, ఎమినిటీస్ సెక్రటరీలు, సానిటే షన్ సెక్రటరీలు, ఎడ్యుకేషన్ సెక్రటరీలు వెల్ఫేర్ సెక్రటరీలతో విడివిడిగా చర్చించి విషయాలు తెలుసుకున్నారు. ఎమినిటీస్ సిబ్బందితో మాట్లాడుతూ రోజూ మున్సిపల్ వాటర్ ఎన్నిసార్లు, ఎక్కడినుండి అందిస్తున్నారు. ట్యాంకుల ద్వారా ఎక్కడైనా సరఫరా చేస్తున్నారా వివరాలు సేకరించారు. తల్లికి వందన అర్హులైన అందరికి అందినదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఎడ్యుకేషన్ సెక్రటరీలను అడిగితెలుసుకున్నారు. ప్లానింగ్ సిబ్బంది రిజిస్ట్రేషన్ శాఖతో సమనవ్య పరచుకొని ప్రభుత్వభూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమ అనంతరం మేక్లీన్స్ రోడ్‌లో జయమ్మ ఇంటి వద్ద ఇంటింటి సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో సబందిత సిబ్బందితో కలసి పరిశీలించారు. నగరపాలక సంస్థ కమీషనర్ నందన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహాణ అధికారి శ్రీధర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి నరసింహులు, గ్రామా వార్డు సచివాలయ అడిషనల్ కమీషనర్ హిమ బిందు తదితరులు పాల్గొన్నారు.

మోడీఫైడ్ సైలెన్సర్లు అమర్చి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 27 ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో, జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో సుమారు 200 మోడిఫైడ్ సైలెన్సర్లను ప్రజల ముందే ధ్వంసం చేశారు. జిల్లా వ్యాప్తంగా సౌండ్ పొల్యూషన్ చేసే మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. సౌండ్ పొల్యూషన్ చేసే సైలెన్సర్లతో ప్రయాణించే వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాల్లో అధిక శబ్దం చేసే సైలెన్సర్లు ఉంటే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలకు, తోటి వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలిగించే రణగొణ ధ్వనులు చేసే సైలెన్సర్లు గల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మోడిఫైడ్ సైలెన్సర్లను తక్షణమే ఊడదీయించి, కంపెనీ ద్వారా అమర్చబడిన ఒరిజినల్ సైలెన్సర్లు మాత్రమే బిగించేలా చర్యలు తీసుకున్నారు. ఇలాంటి మోడిఫైడ్ సైలెన్సర్లు విక్రయించే షాపుల యజమానులు, అమర్చే మెకానిక్‌లపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తరహా స్పెషల్ డ్రైవ్‌లు ఇకపై కూడా నిరంతరంగా కొనసాగుతాయని ప్రకటించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి, శాంతియుతమైన, సురక్షితమైన ప్రయాణాలకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సొజన్య, టౌన్ ఇంచార్జ్ డీఎస్పీ గిరిధర్, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసరావు, నార్త్, సౌత్ ట్రాఫిక్ సీఐలు, ఇతర పోలీసు అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు నేరుగా తెలియజేయాలి

కావలి, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తే వాటికి శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి తెలియచేశారు. కావలి 40వ వార్డు నందు శనివారం ఇంటింటికి ఎమ్మెల్యే సమస్య మీది..పరిష్కారం నాది కార్యక్రమం నిర్వహించారు. వార్డులో అధికారులతో కలసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు అందించిన వినతులను అర్జీల రూపంలో స్వీకరించి, వాటికి సంబందించిన సమస్యలను వెంటనే సంబందిత అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ముస్లీం పెద్దలతో కలసి దర్గాలో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా వుండాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు ఆశిస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకోని పోతుందని కోట్ల రూపాయిల నిధులతో కావలి కనకపట్నం దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. 40వ వార్డులో రూ.65 లక్షలతో అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికోండ కిశోర్, ప్రదానకార్యదర్శి జ్యోతి బాబు రావు, మాజీ అధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, జిల్లా టెలికం బోర్డు అడ్వైజరీ కమిటీ సబ్యుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజేపి పట్టణ అధ్యక్షులు మంద కిరణ్, 40వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ షేక్ రఫీ, అన్ని శాఖల అధికారులు, తదితరులున్నారు.

ప్రతి ఇంటిపై సోలార్ యూనిట్లను అమర్చుకోవాలి : సోమిరెడ్డి

వెంకటాచలం, డిసెంబరు 27, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ సోలార్ యూనిట్లు వాడటం వల్ల కాలుష్యం తగ్గించి అదనపు భారం కూడా తగ్గుతుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటాచలం వద్ద ఉన్న ఎర్రగుంటలోని కమ్యూనిటీ హాల్లో సోలార్ యూనిట్ పై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించారు.2కేవీకి రూ.60 వేలు, 3 నుంచి 10 కేవీ వరకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తోంది.3 కేవీ యూనిట్ ధర రూ.2.20 లక్షలు అనుకుంటే సబ్సిడీ రూ.78 వేలు లభిస్తుంది. మిగిలిన రూ.1.42 లక్షలు పెట్టాలి..అందులోనూ రూ.1.20 లక్షలు బ్యాంకు రుణం అందుతుంది. కేవలం రూ.20 వేలు పెట్టుబడితో ఇళ్లపై 3కేవీ సోలార్ యూనిట్ బిగించుకోవచ్చు ప్రతి నెలా 300 నుంచి 375 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఐదేళ్ల తర్వాత బ్యాంకు లోను తీరిపోవడంతో పాటు ఇంటికి ఉచితంగానే విద్యుత్ లభిస్తుంది. 25 ఏళ్ల వరకు యూనిట్ పనిచేస్తుంది సోలార్ విద్యుత్ వినియోగం పెరిగితే బొగ్గుతో ఉత్పత్తి తగ్గి కాలుష్య సమస్య పరిష్కారమవుతుందిఆంధ్రా ఎంటర్ ప్రైజెస్ కంపెనీ సర్వేపల్లి నియోజకవర్గంలో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కూడా ముందుకొచ్చింది. కంపెనీ ప్రతినిధులు ఇక్కడే ఉండి సర్వీసింగ్ కూడా అందిస్తామని చెబుతున్నారు. ప్రజలు ఆలోచించి సోలార్ యూనిట్లు బిగించుకోవాలని కోరుతున్నాను. మండల పార్టీ అధ్యక్షులు రాధారెడ్డి, బొమ్మి సురేంద్ర, చల్ల నాగార్జున రెడ్డి, సోలార్ కంపెనీ ప్రతినిధులు, నియోజకవర్గంలో ఉన్న రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో డిసెంబర్ 31, జనవరి 1వ తేది నిర్వహించే సంబరాలను ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా ప్రజలు పూర్తిస్థాయిలో పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ వి. సుధాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సురక్షితంగా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, పోలీస్ శాఖ ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. సర్కిల్ పరిధిలోని ఏ ప్రాంతంలో కూడా డీజేలు ఏర్పాటు చేయడం, రోడ్డుకు అడ్డంగా కేక్ కట్ చేయడం, బాణాసంచాలు కాల్చడం పూర్తిగా నిషేదం అన్నారు. ఎక్కడైనా ఈ వేడుకల సందర్భంగా మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సంక్రాంతి సందర్భంగా సర్కిల్ పరిధిలో ఎక్కడైనా కోడి పందాలు, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగరాదన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాలరావు ఉన్నారు.

నెల్లూరు రూరల్లో టిడిపికి బలం

నెల్లూరు రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త జోరుగా కొనసాగుతున్న చేరికలునెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో చెరుకూరి మనోజ్ చౌదరి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజలకు మేలు చేసే విధంగా, పదిమందికి ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమిని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అందరూ కలసికట్టుగా ఒక్కతాటిపై నిలబడి ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, క్లస్టర్ ఇంఛార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, కో క్లస్టర్ ఇంఛార్జ్ ఖాదర్ బాషా, కార్పొరేటర్ చేజర్ల మహేష్, డివిజన్ అధ్యక్షులు దారా మల్లి, టీడీపీ నాయకులు షాక్ చాంద్ బాషా, అన్నంగి రమణయ్య, దిలీప్ రెడ్డి, పోతురాజు రవి, మాసా శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, పిచ్చి రెడ్డి, చంటి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సంగం పోలీస్‌స్టేషన్ తనీఖి చేసిన ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్

సంగం డిసెంబర్ 27 ప్రభాతవార్త : సంగం పోలీస్‌స్టేషన్‌ను ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ ఆఖస్మికంగా తనీఖి చేశారు. వార్షిక తనీఖిలలో భాగంగా పోలీస్‌స్టేషన్‌ను ఆఖస్మికంగా రికారులు పరిశీ లించారు .ఈ కార్య క్రమంలో సిఐ శ్రీనివాసు లురెడ్డి,ఎస్ఐ రాజేష్, సిబ్బంది ఉన్నారు.డిఎస్‌పి వారికి పలు సూచనలు చేశారు.

జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంకు స్ప్రిట్ ఎయిర్ కండిషనర్ అందజేసిన 3ఎఫ్ ఇండస్ట్రీస్

– అభినందించిన ఎస్ఐ ప్రసాద్ రెడ్డి

ముత్తుకూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : ముత్తుకూరు పోలీస్ శిక్షణ విభాగంకు 3ఎఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు నెల్లూరు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంకు ఒక స్ప్రిట్ ఎయిర్ కండీషనర్ (1.5 టన్)ను శనివారం విరాళంగా అందజేసినట్లు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ స్ప్రిట్ ఏసీని సిఎస్ఆర్ మేనేజర్ సునీల్ బాబు, 3 ఎఫ్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శేఖర్ రెడ్డి ఎస్ఐకు అందజేసారు. దీనికి సంబంధించిన అంగీకార పత్రాన్ని డిపిటిసి అధికారుల నుండి సముచితంగా స్వీకరి ంచారు. ఈ ప్రశంసనీయమైన సిఎస్ఆర్ కార్యక్రమానికి వారు అందిస్తున్న నిరంతర సహకారం అనుమతికి జిల్లా పోలీస్ శిక్షణ విభాగం వారు, ముత్తుకూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రెడ్డి హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

బీదకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం నాయకులు

దుత్తలూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు పార్టీ అధిష్టానం జిల్లా రథసారథిగా నియమించడంతో ఉదయగిరి మరింత అభివృద్ధి చెందుతు ందని దుత్తలూరు మండల నాయకులు కాకర్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లిఖార్జున తదితరులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో బీద రవిచంద్ర మరెన్నో ఉన్నత పదవ్రలను అధిష్టిం చాలన్నారు. పని చేసేవారికి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కలిగించి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సంసిద్ధంగా ఉంటారని, దీంతో కార్యకర్తలే బలంగా తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందన్నారు.

ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రజా దర్బార్ ఏర్పాట్లు పరిశీలన రూరల్ డిఎస్పి

కొడవలూరు,డిసెంబర్ 27 ప్రభాతవార్త: మండలంలోని రేగడి చెలిక పంచాయతీ పరిధిలో ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్ నందు ఈనెల 30వ తేదీన జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాట్లను నెల్లూరు రూరల్ డిఎస్పి మక్కినేని శ్రీనివాసరావు సందర్శించారు. ఆయనతో పాటు కొడవ లూరు సి.ఐ సురేంద్రబాబు, స్థానిక ఎస్సై కోటిరెడ్డి, ఇఫ్కోకిసాన్ సెజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కోకో పోటీలో సత్తాచాటిన ప్రభుత్వ జూనియర్ విద్యార్థులు

విడవలూరు,డిశంబర్ 27ప్రభాతవార్త:మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు కోకో పోటీల్లో గెలుపొం దినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.డి దీన దయాల్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నం దు మేరా యువభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో కళాశాల విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. గెలుపొందిన విద్యార్థులకు నిర్వాహకులచే బహుమతులు, ప్రశంస పత్రాలు అందుకు న్నారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఏపీ వాలీబాల్ జట్టుకు కోచ్‌గా నాగరాజు, మేనేజర్‌గా రమేష్

ఇందుకూరుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త : నవంబర్ 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు డీఎల్ఎన్ఆర్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల నందు జరిగిన అండర్-14 రాష్ట్ర స్థాయి బాలికల వాలీబాల్ టోర్నమెంట్, సెలక్షన్స్ జరిగాయి. ఈ టోర్నమెంట్ నందు ఉత్తమ ప్రతిభ కనపరిచిన వివిధ జిల్లా క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. బాలుర జట్టు 2026 జనవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, సెర్మూర్ జిల్లా నందు జరుగు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ జట్టుకు కోచ్‌గా ముదివర్తిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వింజమూరు నాగరాజు, మేనేజర్‌గా ఎంకేఆర్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చింతపంటి రమేష్ వ్యవహరించనున్నారని నెల్లూరు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు బీవీ రమణయ్య, డాక్టర్ ఎం.దేవికా తెలియజేశారు.

31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

లింగసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త : నూతన సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని జనవరి 1వ తేదీకి బదులుగా ఈనెల డిసెంబర్ 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు లింగసముద్రం మండలంలోని అన్ని గ్రామాల్లో పెన్షన్ లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. డిసెంబర్ 31వ తేదీన ఏ కారణం చేతనైనా పెన్షన్ తీసుకోలేని లబ్దిదారులకు జనవరి 2వ తేదీన పెన్షన్లు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కావున ఈ మార్పును గుర్తించి, డిసెంబర్ 31వ తేదీన పెన్షన్ లబ్దిదారులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని కోరారు. ఈ విషయాన్ని ఎంపీడీవో కే.శ్రీనివాసులు వెల్లడించారు.

తిమ్మారెడ్డిపాలెం, గంగపాలెంలో గ్రామాల్లో గ్రామసభ

లింగసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త : లింగ సముద్రం మండలంలోని తిమ్మారెడ్డిపాలెం, గంగ పాలెం గ్రామంలో 3వ విడత రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో శనివారం గ్రామ సభ ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ రమేష్‌బాబు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం. రమణయ్యలు మాట్లాడుతూ అందరూ రైతులు మీకు ఇచ్చిన అవకాశం ఉపయోగించుకొని మీ పొలాలు సక్రమంగా ఉన్నాయో లేదో అందుబాటులో ఉండి సర్వే చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. గ్రామసభలో గ్రామ రెవెన్యూ అధికారి హుస్సేన్, సర్వేయర్ సాయి, శివ, నాయకులు నాగిరెడ్డి, మాల్యాద్రిరెడ్డి, అత్తంటి రంగయ్య, ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ నియామకం

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో శనివారం జిల్లా కిసాన్ మోర్చా నూతన కమిటీని ఎంపిక చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి సూచనల మేరకు ఈ కమిటీలో పదాధికారుల నియామకం జరిగింది. నూతనంగా ఎంపికైన కిసాన్ మోర్చా కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతు సమస్యలను పరిష్కరిస్తూ వారి ప్రయోజనాల కోసం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నిగంటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్రనాథ్‌రెడ్డి, కార్యదర్శి చేవూరి వినయ్ నారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ

వలేటివారిపాలెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త నూతన సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని జనవరి 1వ తేదీకి బదులుగా ఈనెల డిసెంబర్ 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు వలేటివారిపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో పెన్షన్ లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. డిసెంబర్ 31వ తేదీన ఏ కారణం చేతనైనా పెన్షన్ తీసుకోలేని లబ్దిదాఉలకు జనవరి 2వ తేదీన పెన్షన్లు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కావున ఈ మార్పును గుర్తించి, డిసెంబర్ 31వ తేదీన పెన్షన్ లబ్దిదారులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని కోరారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వై.శంకరరావు వెల్లడించారు.

ప్రాథమిక దశ నుంచి మొక్కలు నాటడంపై అవగాహన చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి తెలిపారు. కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో వారి తల్లి జి. సుమతి, సోదరుడు జి. కిరణ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థుల పట్ల ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో పదవ తరగతి చదువుతున్న 170 మంది విద్యార్థులకు అల్పాహారం అందించారని ఇందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పశుసంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత -డా॥శ్రీధర్‌రావు

వలేటివారిపాలెం డిసెంబరు 27, ప్రభాతవార్త : ప్రశుసంక్షేమానికి ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పశుసంవర్ధకశాఖ కందుకూరు ఉప సంచాలకులు డా జి.శ్రీధరరావు పశుపోషకులుకు సూచిం చారు. శనివారం వలేటివారిపాలెం ఏరియా పశువైద్యాశాలలో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహిం చారు.వలేటివారిపాలెం ఏరియా పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డా॥ ఎంతోటి చెన్నకేశవులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యానికి సంక్షేమానికిప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇందులో బాగంగా అవసరమైన అన్ని రకాల టీకాలు, అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రధానంగా ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారత వీర్యం అందుబాటులో ఉందన్నారు.దీని వినియోగంతో కలిగే ప్రయోజనం వివరించారు.ఒక వీర్య నాలిక ప్రభుత్వం రూ.150లకే పంపిణీ చేస్తుందన్నారు. ఇంజక్షన్ ద్వారా పుట్టే దూడలు మేలైన జాతి లక్షణాలు, పాల సార ఇచ్చే దూడలు పుడతాయని అన్నారు.డా చెన్నకేశవులు మాట్లాడుతూ విధి నిర్వహ ణలో ప్రభుత్వ లక్ష్యాలను త్వరతగతిన పూర్తి చేయాలని పశు సంవర్ధక శాఖ సహాయకులకు సూచించారు. జనవరి 17తేదీ నుండి వి వి పాలెం, లింగసముద్రం మండలాలలో ఆవులు,గేదలు, గొర్రెలు, మేకలలో ఉచితముగా నులి పురుగుల మందులు పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోకూరు పశు వైద్యులు డా॥ సుదర్శి సుధాకర్ మాట్లాడుతూ గొర్రెలు మరియు మేకలలో వచ్చే పారుడు రోగము, చిటుక రోగము వ్యాధి లక్షణాలు,నివారణ టీకాలు తది తర అంశాల ప్రాముఖ్యత తెలియజేసారు.కోవూరు పశు వైద్యులు డా వై. శ్రీకాంత్ మాట్లాడుతూ విధి నిర్వ హణలో చేపట్టాల్సిన ఆన్లైన్ ప్రక్రియ విదివిదానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో చిన్నపవని పశు వైద్యులు డా॥సుబ్రహ్మణ్యం, మొగిలిచర్ల గ్రామీణ పశు వైద్యకేంద్రం జెవివో వి.రమణయ్య తదితరులు పాల్గొ న్నారు.

29న మాలకొండ హుండీల లెక్కింపు

వలేటివారిపాలెం డిసెంబరు 27, ప్రభాతవార్త : ఈ నెల 29న మండలంలోని మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ హుండీలను లెక్కించనున్నారు.భక్తులు తమ మొక్కుబడులు,కానుకలును గత రెండు నెలలకి పైగా ఈ హుండీల ద్వారా స్వామివారికి సమర్పించినట్లు ఆలయ డీసీ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ హుండీలను సోమవారం ఉదయం 8గం॥లనుంచి కొండపై ఆలయ సన్నిదిలో దేవాదాయ ధర్మాదాయ అధికారుల సమక్షంలో లెక్కించనున్నట్లు ఆయన తెలిపారు.

ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం పై సమీక్ష

బిట్రగుంట డిసెంబర్ 27 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 30వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లపై శనివారం దేవస్థాన ప్రాంగణంలో రెవిన్యూ పోలీస్ దేవాదాయ శాఖ అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించి అనంతరం చేపట బోయే ఏర్పాట్లపై పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కావలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు, బిట్రగు ంట ఎస్సై ప్రభాకర్,తాసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రాధాకృష్ణ తెలిపిన సమాచారం మేరకు ముక్కోటి ఏకాదశి శ్రీ స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఈనెల 30వ తేదీన ఉదయం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు భక్తులకు అందుబాటులో ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు జిల్లా నలుమూల నుండి శ్రీ స్వామివారి దర్శనం కోసం వేలాదిమంది తరలి రానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు కూడా సహకరించి ప్రశాంతంగా శ్రీ స్వామివారి దర్శనం చేసుకో వలసిందిగా సూచించారు.

సబ్ జైలు నందు న్యాయ విజ్ఞాన సదస్సు

కావలి,డిసెంబరు27ప్రభాతవార్త : కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో కావలి సబ్ జైలు నందు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కావలి సీనియర్ సివిల్ జడ్జ్ ఎ. గీతా వాణీ పాల్గొని మాట్లాడారు. ఖైధిలు మంచి ప్రవర్తనతో నడుచుకోని సమాజంలో గౌరవంగా జీవించాలని అలాగే చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు, మాదక ద్రవ్యాలకు దూర ంగా వుండాలని చూసించారు. ఎవరికైనా లాయరును పెట్టుకునే స్థోమత లేకపోతే వారికి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ద్వారా ఉచితంగా లాయర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అక్కడ అందిస్తున్న ఆహార పధార్థాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ. సాయి ప్రసాద్, పియల్‌వి సిహెచ్ ఆశోక్, లోక్ అధాలత్ మెంబర్ యం. మాలకోండా రెడ్డి, జైలు సూపరిడెంట్ చిన్న సుబ్బ య్య, లోక్ అధాలత్ సిబ్బంది, జైలు సిబ్బంది, ఖైదిలు, పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 18వ విడత సామాజిక తనిఖీ బృందం చేపట్టిన పనులను పరిశీలి ంచడం జరుగుతుందని, ఇందుకు ఆయా పంచాయతీ అధికారులు సహకరించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం పనులకు సంబంధించి ఈ సోషల్ ఆడిట్ బృందాలు నిశిత పరిశీలన చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా టెక్నికల్ అసిస్టెంట్ సాధిక్, ఈసీ ప్రసాద్, డీఆర్‌పీ శామ్యూల్, మధు, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొన్న గీతాంజలి విద్యార్థులు

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్ వెం కట ఆనంద్, పి. రాజేశ్వరిలు ఈ నెల 17వ తేది నుంచి 23 తేది వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొన్నారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలి పారు.ఈ మేరకు శనివారం కళాశాల ఆవరణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం తరపున అనంత పూర్ జేఎన్‌టీయూ నుంచి విద్యార్థులు ఈ జాతీయ సమైక్యతకు ఎంపికయ్యారన్నారు. ఈ పోటీల్లో తమ విద్యార్థి ఎస్.వెంకట ఆనంద్ వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి పొంది గోల్డ్ మెడల్ సాధించారన్నారు. అదేవిధంగా రంగోలి పోటీలో రాజేశ్వరికి తృతీయ బహుమతి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఇరు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులు రెడ్డి, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, అడ్మిన్ డాక్టర్ శ్రీ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. సాయి సింధూరి, ఎస్‌కే ఖాజా రసూల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని రామాపురం ఎన్టీఆర్ కాలనీలో ప్రతి నెల 4వ శనివారం నిర్వహించే ఈసీసీఈ డే కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని సూపర్‌వైజర్ ఉమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ చదివే విద్యార్థుల తల్లులను పిలిపించి వారికితోచిన విధంగా బొమ్మలు, చిత్రపటాలు వేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తల్లుల సమక్షంలోనే చిన్నారుల చేత డ్రాయింగ్ పోటీలు, వివిధ రకాల ఆటల పోటీలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో వారు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

వంద రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : పదవ తరగతి చదివే విద్యార్థులు ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల ప్రణాలికను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం పాటూరు పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో ఆమె చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వంద రోజుల పాటు వేరే ధ్యాస లేకుండా కేవలం చదువు మీదే దృష్టి పెడితే మంచి ఫలితాలు తప్పక వస్తాయన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఎంఈవో-2 తన సొంత నిధులతో అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

వైకాపా మండల నేత సోదరికి ఘననివాళులు

కొడవలూరు,డిసెంబర్ 27 ప్రభాతవార్త: మండలం దామేగుంట గ్రామానికి చెందిన వైకాపా మండల పార్టీ అధ్యక్షులు చిమటా శేషగిరి సోదరి గోపిశెట్టి బుజ్జమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి మాజీ మంత్రి, వైకాపా పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నివాళులర్పించి బుజ్జమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయనతోపాటు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, మండల నాయకులు కొట్టే మల్లికార్జున్, మురళి,గళ్ళ సుబ్బారావు,చిమటా హరిత, వెంకటేశ్వర్లు,అనిసేపల్లి వెంకట రత్నం, వేల్పుల హరిబాబు, నరసింహారావు, సుంకర సుధీర్, చిమటా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆట పాటల నడుమ అంగన్‌వాడీ విద్య:సిడిపిఓ పద్మజాకుమారి

కలిగిరి,డిసెంబర్27, ప్రభాతవార్త అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలమద్య అంగన్వాడీ చదువులు సాగించాలని ఐసిడియస్ వింజమూరు ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్ పద్మజా కుమారి తెలిపారు.శనివారం కలిగిరిలోని కొత్తూరు అంగన్వాడీకేంద్రములో అంగన్‌వాడీ విద్య ఆటపాటల విద్య అనే కార్యక్రమానికి సిడిపిఓ హాజరైనారు. ఈ సందర్భంగా పిల్లలచేత ఆడించడం ఆడిస్తూ అక్షరాలు పలికించడం తల్లులో చిన్నారుల విద్యపై సమీక్షిచడం జరిగింది. తల్లులు చిన్నారులతో ఆటపాటలు చేయించారు.అనంతరం అంగన్వాడీ చిన్నారులను చాటున కూర్చోబెట్టి తల్లులుచేత తమ పిల్లలను కనుక్కునే కార్యాక్రమాలు చేపట్టారు . అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులచేత ప్లాస్టిక్ కవర్లతో బొమ్మలు తయారు చేయించి అందరికీ చూపించారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ చిన్నారులకు సులభ రీతిలో అర్థమయ్యేవిదంగా అంగన్వాడీ కేంద్రాలలో చదువు నేర్పించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ,తల్లులకు పౌష్టికాహారం అందజేయడం, చిన్నారుల బరువులు ఎప్పటికప్పుడు చూస్తూ వైద్య శిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలు తల్లులకు చిన్నారులు చేయించడం జరుగుతుందన్నారు. అంగన్వఆడి విద్య అంటే అందమై విద్యగా ఇక్కడ పిల్లల్ని తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కార్యకర్త పాలూరి రాజేశ్వరి ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి తల్లులు, చిన్నారులు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈడే

దుత్తలూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త మండలంలోని బ్రహ్మేశ్వరం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఈసీసీడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉదయగిరి సీడీపీవో పుణ్యవతి హాజరయ్యారు. తల్లులతో పిల్లలను గురితనంచడం అనే ఆటను ఆడించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో పడుకోబెట్టి వారి పాదాలు మాత్రమే కనిపించేలా తెర కట్టి తల్లిదండ్రులు చేత పిల్లలను గుర్తింపచేశారు. అలాగే ముస్తాబు కార్యక్రమంపై అవగాహన కలిగించివ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యర్థాలతో అంగన్‌వాడీ యాక్టివిటిస్‌కు పనికొచ్చే వస్తువులను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ షాను, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా మార్పుపై సోషల్ మీడియాలో ప్రకటనపై జెఎసిలో ఆనందోత్సవాలు

రాపూరు,డిసెంబరు27ప్రభాతవార్త : జిల్లాల పునర్విభనలో బాగంగా రాపూరు,కలువాయి, సైదాపురం మండలాలను యధా తదంగా నెల్లూరు జిల్లాలోనే వుంచుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న

ఎన్నికల నియమావళిపై బూత్ లెవెల్ అధికారులకు ఏజెంట్లకు అవగాహన కార్యక్రమం

మనుబోలు డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండలకేంద్రమైన సిఆర్ఆర్ కళ్యాణ మండపంలో శనివారం తహసిల్దారు రమాదేవి ఎంపిడిఒ జలజాక్షి అద్యక్షతన బిఎల్ఒలకు బూత్ ఏజెంట్లకు ఎన్నికల నియమావళిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దారు రమాదేవి మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు బిఎల్ఎ ఆధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని దీనియొక్క ముఖ్య ఉద్దేశం ఓటర్ల జాబితా సర్వే జనవరిలో జరుగుతుందని తెలిపారు. ఇంటింటా సర్వే నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. బిఎల్ఒలకు ఇంటింటా సర్వేలో సహకరిస్తే ఓటర్ల జాబితా సజావుగా తయారువుతుందని అన్నారు.మన రాష్ట్రంలో కూడీ ఈకార్యక్రమం ప్రారంభమైనందున మండల వ్యాప్తంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, చేరెడ్డి పద్మనాభరెడ్డి, ముంగర విజయబాస్కర్‌రెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్, రాయపాటి కిరణ్‌కుమార్ ,నూనె లక్ష్మయ్యయాదవ్, వెడిచర్ల దినేష్‌రెడ్డి, ఇనమడుగు వేణుగోపాల్‌రెడ్డి, రావుల జితేంద్ర గౌడ్ పెనమల్లి వెంకట కృష్ణారెడ్డి, రాజేంద్ర యాదవ్, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధల నడుమ మెట్ల పూజ

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డి పాళెంలోని జెండాదిబ్బ రోడ్డు లో వున్న శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మెట్ల పూజ అయ్యప్ప స్వాములు అత్యంత భక్తి శ్రద్ధల నడుమ మెట్ల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వాములు భక్తి శ్రద్ధలతో స్వామి గీతాలు ఆలపించారు. 18 మెట్లకు పూజలు కర్పూరం వెలిగించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున అయ్యప్పస్వాములు ఈ మెట్ట పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను నారాయణస్వామి, బాలకృష్ణస్వామి పర్యవేక్షించారు. పెద్దఎత్తున భిక్ష కార్యక్రమం చేశారు.

మినగల్లులో వీర్ బాల్ దివస్ కార్యక్రమం

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త
బిజెపి బుచ్చిరెడ్డిపాళెం రూరల్ అద్యక్షులు సిద్దన మనుహ ర్‌రెడ్డి ఆద్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం మినగల్లు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఇన్‌చార్జి హెడ్‌మాష్టార్ సురేష్‌రెడ్డి వ్యవహా రించారు. ముఖ్య వక్తగా వద్ది.రవికుమార్ పాల్గొ న్నారు. ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని పిల్లలకు వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యా యులు బిజెపిమండల పూర్వ అద్యక్షులు గండి రఘురామ య్య, మండలప్రధాన కార్యదర్శులు పెజ్జాయి క్రిష్ణారెడ్డి, అల్లం మస్తానయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గంజం పెంచల ప్రసాద్, స్థానిక బిజెపి నాయకులు యల్లాల శివప్రసాద్‌రెడ్డి, జిలెల్ల సంజీవయ్య,తదితరులు పాల్గొన్నారు.

బుచ్చి పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డి పాళెంలోని మున్సిపాల్టీలో ఉన్న వంద మంది పారి శుద్ధ్య కార్మికులకు ఆర్టీసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆర్టీసి బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో సురేష్‌రెడ్డి మాట్లాడుతు దేశ భద్రత కోసం సరిహద్దులో సైనికులు ఏవిధంగా పనిచేస్తారో బుచ్చిరెడ్డిపాళెంలోని మున్సిపాల్టీ కార్మికులు కూడా అదే విధంగా పనిచేస్తారని ఆయన ప్రశంసించారు.కోవిడ్ సమయంలో వారి సేవలు చేసిన సేవలు అద్భుతమని అన్నారు.వారు దేవుళ్ళతో సమానం అని ప్రసంశించారు. ప్రజలు ఆర్టీసి సంస్థ వ్యాపార సంస్థలాగా చూడకూడదని ఒక సేవా సంస్థగానే గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఆర్ఎం,ఆత్మకూరు, ఉదయగిరి డిపోమేనేజర్లు,ఆర్టీసి సిబ్బంది, బిజెపి అర్బన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్, రూరల్ మండల అద్యక్షులు సిద్దన మనోహర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు, అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, సీనియర్ నాయకులు ఇనుగూరు బాలయ్య, రూరల్ బ్యాంకు డైరక్టర్ మాచవరం శ్రీనివాసులు, కోప్పోలు మస్తానయ్య, యారాశి రామారావు, జడపల్లి రవణమ్మ, బొందిలి శాలిని రాణి, తానా మణికంఠ బిజెపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండి బలోపేతం అవుదాము



కావలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త: కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులస్తులం ఐక్యంగా ఉండి బలోపేతం అవుదామని ఏపీ కాపు జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నాయుడు పిలుపునిచ్చారు.కావలి పట్టణంలోని లేక్ వ్యూ హోటల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో కావలి నియోజకవర్గ నూతన కమిటీని ఆయన నియమించారు. కావలి నియోజకవర్గ కాపు జేఏసి అధ్యక్షులుగా తోట రాజేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా పొలకం హరికృష్ణ, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులుగా పాలడుగు వెంకటేశ్వర రావు, కావలి పట్టణ అధ్యక్షులుగా మామిడాల సాయి కుమార్, ఉపాధ్యక్షులుగా రామిశెట్టి శ్రీనివాసులు, కావలి రూరల్ మండల అధ్యక్షులుగా అమిరిశెట్టి శ్రీ హరి, కావలి నియోజకవర్గ లీగల్ అధ్యక్షులుగా బచ్చు వెంకట మధుసూదనరావు, పట్టణ యువజన ఉపాధ్యక్షులుగా కటారి వెంకటేష్, పట్టణ యువజన అధ్యక్షులుగా నెల్లూరు సాయి సుభాష్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడుగా కత్తుల కిరణ్ నాయుడు, కావలి రూరల్ మండల యువజన అధ్యక్షుడుగా అలహరి గోపికృష్ణ, కావలి నియోజకవర్గ కన్వీనర్‌గా పసుపులేటి మహేష్‌లను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని, జేఏసి కులాల్లోని ఎవ్వరికీ కష్టం వచ్చినా, వారికి అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్య, ఉద్యోగం, వైద్యం, తదితర అవసరాలలో జేఏసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని దెబ్బతీయొద్దు

దుత్తలూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని దుత్తలూరు మండల సీపీఎం నాయకులు సింహాద్రి, మల్లిఖార్జునలు కోరారు. మల్లిఖార్జున్ మాట్లాడుతూ 2004లో అప్పటి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసింది అన్నారు. ఈ పథకం కింద దేశంలో కోట్లాది మంది ఉపాధి పొంతుతుందన్నారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చి నూతన సవరణను చేస్తూ జీవో జారీ చేయడం దారుణం అన్నారు. ఈ విధానంతో భవిష్యత్తులో కూలీలకు పని దొరికే పరిస్థితులు ఉండవు అన్నారు. కేంద్రం భారం తగ్గించుకునే రాష్ట్రాలపై భారం పెంచి నిర్వీర్యం చేసే యోచనలో ఉందన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

న్యాయవాదిగా కరవది భాస్కర్

కావలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:న్యాయవాదిగా కావలికి చెందిన కరవది భాస్కర్ మూడు సంవత్సరాలు కోర్సు పూర్తి చేసి శనివారం అమరావతిలోని హైకోర్టులో ది బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రొవిజినల్ ఆఫ్ ఎన్రోల్మెంట్ యాజ్ అడ్వకేట్‌గా ప్రమాణం చేసి సర్టిఫికెట్ అందుకున్నారు. ఆయన గతంలో కావలిలో పిడియస్‌యులో విద్యార్థి సంఘ నాయకుడుగా, సిపిఎంయల్ పార్టీ నేతగా ప్రజా సమస్యల పట్ల ఉద్యమాలు,పోరాటాలు చేసిన నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. పేదల సమస్యల పట్ల స్పందించే భాస్కర్ న్యాయవాది వృత్తిలోకి రావటం పట్ల ఆయన స్నేహితులు, సన్నిహితులు, హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

గిరిజనుల పట్ల ఎందుకు ఇంత వివక్షత...!

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల పట్ల ఎందుకింత వివక్షత అంటూ మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి భర్త జయవర్ధన్ ప్రశ్నించారు. శనివారం నెల్లూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జయవర్ధన్ ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. నీతికి, న్యాయానికి ధర్మానికి, చట్టానికి అని చెప్పుకునే నాలుగో సింహం రూప్ కుమార్ యాదవ్ చట్టాల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత పది రోజులు గా ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కు తప్పుప్రతి ఒక్కరికి వద్దకు వెళుతూ దండాలు దస్కాలు పెట్టడం, ఆయనేదో సాధించినట్టుగా ప్రచారం చేసుకోవడం బాధాకరమన్నారు. ఇదేనా మీకు తెలిసిన చట్టం అంటూ రూప్ కుమార్ యాదవ్ పై విరుచుకు పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వైజాగ్ లో అవలంబించిన పద్ధతిని నెల్లూరులో ఎందుకు నిర్వహించలేదన్నారు.అక్కడ 19వ తేదీన అవిశ్వాస తీర్మానం పెడితే. 28వ తేదీన ఎన్నిక జరిగింది. మరి నెల్లూరులో కూడా అదే చట్టాన్ని అమలు చేయాలి కదా అంటూ ప్రశ్నించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచిం చిన రాజ్యా ంగాన్ని ఎందు కు అమలు చేయడం లేదన్నారు. వైజాగ్ లో పది రోజుల్లో కొత్త మేయర్ ను ఎన్నుకున్నా రు. ఇక్కడ అది వర్తించదా ? మమ్మ ల్ని కాదన్నారు , మరో గిరిజను లకు అవకాశం కల్పించాలి కదా అంటూ డిమాండ్ చేశారు.ఇక్కడ కూడా ఇద్దరు గిరిజన బిడ్డలు టిడిపిలోనే ఉన్నారు కదా, మరి ఎందుకు న్యాయం చేయలేదు అంటూ ఆయన మండిపడ్డారు.వెంటనే ప్రభుత్వం స్పందిం చకపోతే , ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఈ ఉద్యమంలో మాజీ మేయర్ స్రవంతి పాల్గొంటారని తెలిపారు. గిరిజనులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమాన్ని రాష్ట్రస్థాయిలో చేపడతామని ఆయన అన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం-రాపూరు
తేది 28-12-2025
టెండర్ ప్రకటన
రాపూరు మండలం రాపూరు గ్రామపంచాయతీ పరిధిలో మార్కెట్ రుసుం వసూలు చేసుకు నేందుకు 31-12-2025 బుధవారం ఉదయం 10-30 గంటలకు వేలం నిర్వహించబడును. వేలంపాటలో పాల్గొనేవారు రూ. 50000 డిపాజిట్, రూ.5000 ధరవాత్ కట్టవలెను. గ్రామపంచాయతీ పనివేళలో వచ్చి కట్టవలెను. షరతులు వర్తిస్తాయి. వేలం పాట 31-12-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు జరుగును. వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా డిపాజిట్ ధరావత్తు కట్టవలెను.
ఇట్లు : గ్రామపంచాయతీ, రాపూరు

అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన అందించిన వాజ్‌పేయి

దుత్తలూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : భారతదేశాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దివంగత ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి దేశానికి మంచి పాలన అందించి ప్రజలందరి మదిలో చిరస్మరణీయుడిగా నిలిచారని జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి అన్నారు. అటల్ బిహారి వాజ్ పేయి పేద ప్రజల మనసులో నిలిచారన్నారు. నర్రవాడ గ్రామంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం 21వ శతాబ్దంలోకి నడిపించిన దూరదృష్టి గల రాజకీయ దురందురుడు అని అన్నారు. గ్రామీణ జాతీయ రహదారులను విద్య, ఆరోగ్యం తదితర అన్ని రంగాల్లో పథకాలు రూపొందించి అమలు చేసిన నాయకుడు వాజ్‌పేయి అన్నారు.

దుత్తలూరు సెంటర్లో బస్టాండ్ ఏర్పాటు చేయండి

దుత్తలూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : మండల కేంద్రమైన దుత్తలూరు సెంటర్లో బస్టాండ్‌తో పాటు మరుగుదొడ్లు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. వర్షం వస్తే బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు చెట్ల కింద నిలబడవలసివస్తుందని అలాగే మరుగుదొడ్లు లేవని ముఖ్యంగా మహిళలు బాత్రూమ్‌లకు వెళ్లాలన్న అగచాట్లు పడుతున్నాని అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజలకు అవసరం అయిన బస్టాండ్‌తో పాటు మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

బెల్ట్ షాపుల అడ్డాగా మారుతున్న దుత్తలూరు మండలం..!

దుత్తలూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని నర్రవాడ, వెంగన్నపాలెం గ్రామాల్లో బెల్టు షాపులు అక్రమంగా వెలిశాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక వైన్ షాపుల ద్వారా మాత్రమే జరగాల్సిన మద్యం విక్రయాలు బెల్టు షాపుల ద్వారా యధేచ్చగా సాగుతున్నాయని పలువురు వాపోతున్నారు. బెల్టు షాపుల ద్వాఆర మద్యం అసలు రేట్ కంటే యాభై నుంచి వంద రూపాయలు వరకు ఎక్కువగా అమ్ముతున్నారని వాపోతున్నారు. అధిక ధరలకు మద్యం అమ్ముతున్న దీనిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ అక్రమ మద్యం విక్రయాలను పోలీసు, ఎక్సైజ్ శాఖలు అరికట్టాలని మహిళలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈడే

దుత్తలూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : మండలంలోని బ్రహ్మేశ్వరం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఈసీసీడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఉదయగిరి సీడీపీవో పుణ్యవతి హాజరయ్యారు. తల్లులతో పిల్లలను గురితనంచడం అనే ఆటను ఆడించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రం లో పడుకోబెట్టి వారి పాదాలు మాత్రమే కనిపించేలా తెర కట్టి తల్లిదండ్రులు చేత పిల్లలను గుర్తింపచేశారు. అలాగే ముస్తాబు కార్యక్రమంపై అవగాహన కలిగించివ్యక్తిగత, పరిసరాల పరిశు భ్రత పాటించాలన్నారు. వ్యర్థాలతో అంగన్‌వాడీ యాక్టివిటిస్‌కు పనికొచ్చే వస్తువులను తయారు చేశారు. ో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ షాను, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బోగోలులో వీర దివాస్ కార్యక్రమం

బిట్రగుంట డిసెంబర్ 27 ప్రభాతవార్త : బోగోలు మండలం లో ని ఎంకెఎస్ పాఠశాల లో శనివారం చిన్నారుల మధ్య వీర దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు వీర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో దేశం కోసం దేశంకోసం ధర్మకోసం చిన్నారులుచేసినా ప్రాణ త్యాగాన్ని చిన్నారులకు వివరించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నెల్లూరు జిల్లా కార్యదర్శి నూకసాని శ్రీనివాసులు,, ఉపాధ్యక్షులు వెంకట్ రమణయ్య మాజీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు బిజెపి నాయకులు గోవిందా రాజులు గారు,సీనియర్ నాయకులు జంపానిప్రసాద్, కోశాధికారి పసుపులేటి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

చేజర్లకు కొనసాగుతున్న అభినందనల వెల్లువ

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : నెల్లూరు టీడీపీ ప్రధాన కార్యదర్శిగా 5వ సారి బాధ్యతలు స్వీకరించిన టీడీపీ సీనియర్ నాయకుడు చేజర్ల వెంకటేశ్వర రెడ్డిని శనివారం టీడీపీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ జి. ఉమా, మాజీ సర్పంచ్ చెంచమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు బీద భాస్కర్, బీద మోహన్ తదితరులు శాలువా, పూలమొక్కతో కలిసి ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోవూరు పట్టణ టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. గోపాల్, వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం పై సమీక్ష

బిట్రగుంట డిసెంబర్ 27 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 30వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లపై శనివారం దేవస్థాన ప్రాంగణంలో రెవిన్యూ పోలీస్ దేవాదాయ శాఖ అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించి అనంతరం చేపట్టబోయే ఏర్పాట్లపై పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కావలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు, బిట్రగుంట ఎస్సై ప్రభాకర్,తాసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రాధాకృష్ణ తెలిపిన సమాచారం మేరకు ముక్కోటి ఏకాదశి శ్రీ స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఈనెల 30వ తేదీన ఉదయం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు భక్తులకు అందుబాటులో ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు జిల్లా నలుమూల నుండి శ్రీ స్వామివారి దర్శనం కోసం వేలాదిమంది తరలి రానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు కూడా సహకరించి ప్రశాంతంగా శ్రీ స్వామివారి దర్శనం చేసుకోవలసిందిగా సూచించారు.

ఘనంగా అన్నదానం

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయి మందిరంలో మార్గశిర మాస శనివారం పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చ కులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా నిఖిలేష్ రెడ్డి, పావని కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు విద్యా బుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మం డలం ఇనమడుగు సెక్టార్ పరిధిలోని వేగూరు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఈసీసీఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కేంద్రంలో చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించడమే కాకుండా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రూపొందించిన ముస్తాబు కార్యక్రమాన్ని కూడా తల్లులు అవగాహన చేసుకుని తమ చిన్నారులను కేంద్రానికి పరిశుభ్రంగా వచ్చేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో తల్లుల చేత బొమ్మలు గీసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అనిత, ఉషా, ఆయాలు సుభాషిణి, శారదలు ఉన్నారు.

ఇఫ్కో సెజ్లో ఇథనాల్ పరిశ్రమకు తావు లేదు

– కాంగ్రెస్, వామపక్షాల ఘాటు నిరసన నెల్లూరు

నెల్లూరు రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త : ఇఫ్కో సెజ్లో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. జెట్టి శేషారెడ్డి భవన్లో రాజకీయ వామపక్ష ప్రజాసంఘాలతో కలిసి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇథనాల్ పరిశ్రమ వల్ల తీవ్ర గాలి కాలుష్యం ఏర్పడి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాల్లో తిరస్కరణకు గురైన ఈ పరిశ్రమను నెల్లూరులో ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ, ఇథనాల్ పరిశ్రమ వల్ల నీటి కొరత తీవ్రమవడమే కాకుండా ఆహార ధాన్యాల ధరలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. జ్వలనశీల రసాయనాల విడుదలతో చుట్టుపక్కల గ్రామాలు ఎప్పుడైనా ప్రమాదంలో పడే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ, 2030 నాటికి పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకొస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇప్పుడు ఇథనాల్ పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం విధానపరమైన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.రాంబాబు మాట్లాడుతూ, ఇథనాల్ నిల్వ ట్యాంకులు పేలితే చుట్టుపక్కల గ్రామాల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేస్తూ కార్పొరేట్ లాభాల కోసమే ఈ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జన విజ్ఞాన వేదికకు చెందిన పర్యావరణ, సామాజిక వేత్తలు డాక్టర్ రఫీ, మాల్యాద్రి, సుబ్బారెడ్డి, జాషువా మాట్లాడుతూ, ఈ కాలుష్య ప్రభావం కేవలం మనుషులకే కాకుండా పశుపక్షాదులు, భూగర్భ జలాలు, చెరువులపై కూడా తీవ్రంగా పడుతుందని హెచ్చరించారు.ఇటువంటి కాలుష్య పరిశ్రమలు నెల్లూరు జిల్లాలో అవసరం లేదని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పక్కన పెట్టి కొద్దిమంది కేంద్ర ప్రభుత్వ పెద్దల వారసులకు లాభాలు చేకూర్చేందుకే ఇథనాల్ పరిశ్రమను ఇఫ్కో సెజ్లో ఏర్పాటు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా అని వారు ప్రశ్నించారు. ఈ పరిశ్రమ వల్ల స్థానిక యువతకు గణనీయమైన ఉద్యోగ అవకాశాలు రావని స్పష్టం చేశారు.సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు నష్టం కలిగించే ఇలాంటి ఫ్యాక్టరీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుధీర్ తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్తో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాల్య సంరక్షణ విద్యా దినోత్సవం

కొడవలూరు,డిసెంబర్27 ప్రభాతవార్త: మండలం నార్త్ రాజుపాలెంలో దిన్నె ఎస్సీ అంగన్వాడి సెంటర్ లో బాల్య సంరక్షణ విద్యా దినోత్సవ కార్యక్రమం సూపర్వైజర్ టి. నాగభూషణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడి పిల్లల తల్లులకు చిత్రలేఖ వేయడం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ సంరక్షణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ఈ కార్యక్రమాన్ని ప్రతినెల జరుపుకుంటామన్నారు. అద్దె భవనమైన అంగన్వాడి కార్యకర్త ఎంతో శ్రద్ధతో పిల్లలకు ఎన్నో ఉపయోగపడే ఆట బొమ్మలను తయారుచేసి ప్రీస్కూల్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని ఆమెను కొనియాడారు. అనంతరం తల్లులకు ఆటల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ఎన్ సుదర్శన, ఆయా టి. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకోవడం తెలిసిన పార్టీ

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ : కాకాణి

మనుబోలు డిసెంబర్ 27 ప్రభాతవార్త : అధికార పార్టీ మరియు ఆ పార్

బుచ్చిలో వేడుకగా గంధమహోత్సవం

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని ఖాజానగర్‌లో స్థాపించివున్న "ఆస్తా న యో ఖాదరియా " నుండి సదరు ఆస్తానా పీఠాదిపతి అయిన ఖాజా అబుల్ ఇర్ పాన్ షాముహ్మమద్ అబ్దుల్ అజీజ్ నా యకత్వంలో గంధమహోత్సవం వేడుకగా మేళతాళాలతో వైభవంగా జరిగిం ది,.అజ్‌మీర్ గ్రామంలో వెలసియున్న హ జరత్ ఖాజాగరీబునావాజ్ వారి 814 వ గంధమహోత్సవం ఇది అని పెద్దలు తెలి పారు. అలినగర్‌లో స్థాపించబడి వున్న " ఆస్తానయో చిష్తియోలో సమర్పించడ"మై నది. ఈ గంధమహోత్సవంలో భక్తు లు,సుప్రసిద్ధ సూఫీగురువులు పాల్గొ న్నా రు. భక్తులందరు సహపంక్తి బోజనం చేశా రు. మహిఫిలె సమా (భక్తిగీతాలాపన) కార్యక్రమం నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో జెండాదిబ్బ గ్రామంలో గంధమహోత్సవం

సంగం డిసెంబర్ 27 ప్రభాతవార్త సంగం మండలం జెండాదిబ్బ గ్రా మంలో హజరత్ ఖ్వాజా మెయినుద్దీన్ చిష్తి హసన్ సంజరి అజ్మీరి వారి ఛట్టీ షరిఫ్ గంధమహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఆస్తానయా ఖాదరియా వఖాన్‌ఖాయ్ చిష్తియాలో హజరత్ ఖ్వాజా అబుల్ అతా షాహ్ మొహ మ్మద్ ఖాదర్‌బాషా మొయిని ఖాలిది వజూది షంసీ ఆధ్వర్యంలో శిష్య బృందంతో ఘనంగా నిర్వహించారు. సలాం ఖత్మా ఖుర్‌ఆన్ ఫాతెహా ఔర్ దుతి ప్రార్థనలు నిర్వహించారు. చిరాగ్ రోషన్ ఖ్వాజా షియా వారి దీపారాధన చేశారు.మహెఫిలే సమా (ఖవ్వాలి) రాత్రికి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నెల్లూరు హరినాథపురంలో ఏపీ హంస జిల్లా కార్యవర్గ సమావేశం

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త -వైద్యం నెల్లూరు హరినాథపురం, ప్రైవేటు భవనం నందు ఏపీ హంస జి ల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్య క్షులు చేజర్ల సుధాకరరావు, జిల్లా సెక్ర టరీ బి.కమల్ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేయడం జరిగింది. ఈ సమా వేశంను ఉద్దేశించి ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్ కాబడిన హెల్త్ అసిస్టెంట్లకు హెల్త్ సూపర్‌వైజర్లుగా పదోన్నతి కల్పించాలని చాలా మంది రిటైర్మెంట్ స్టేజికి దగ్గరలో ఉన్నారని, జాప్యం జరగడం వల్ల 24 సంవత్సరాలు సర్వీస్ చేసి రెగ్యులర్ కాబడి కూడా పదోన్నతులు లేకుండానే రిటైర్డ్ కావడం జరుగుతుందని ఉన్నతాధికారులు వెంటనే పదోన్నతులపై దృష్టి సారించాలన్నారు. అదే విధంగా 28 సంవత్సరాలు పైబడి పదోన్నతులు లేకుండానే ఏఎన్ఎంలుగా కొనసాగుతున్న ఏఎన్ఎంలకు హెల్త్ సూపర్‌వైజర్లుగా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు సిటీ సంబంధించి ఖాళీగా ఉన్న సిటీ వైస్ ప్రెజిడెంట్‌ను ఎలక్షన్ ప్రాసెస్ నిర్వహించి సీహెచ్ ఉదయ్ కిరణ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏపీ హంస సిటీ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక కాబడిన సీహెచ్ ఉదయ్ కిరణ్ ని ఘనంగా ఏపీ హంస నాయకులు అభినందించారు. అనంతరం ఏపీ హంస అసోసియేషన్ అధికా రులు ఉద్యోగులతో ఈహెచ్ఎస్ పరిధిలో ఉన్న వారితో పాటు, ఈహెచ్ఎస్ పరిదిలో లేని కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఇతర విధానాల్లో పని చేస్తున్న వారికి ఇందిరా డెంటల్ హాస్పిటల్ వారు కొంత మేరకు ఉచితంగా సేవలు అందిస్తున్నారని, వారి సేవలో అభినందనీయమని కొనియాడారు. ఎంతో మంచిగా సేవలం దిస్తున్న ఇందిరా డెంటల్ అధినేత డాక్టర్ వివేకానంద రెడ్డిని ఏపీ హంస నాయకులు ఘనంగా అభినం దించారు. ఏపీ హంస గౌరవ సలహాదారులు ఆరవ పరిమళ, జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, సిటీ అధ్యక్షు లు ఎండీ గౌస్ భాషా, సిటీ సెక్రటరీ మంజరి, సిటీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ కాంతమ్మ, ఏపీ హంస నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణ నిర్మాణాలపై సర్వేయతో మార్జిన్ మార్కింగ్

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నగర పర్యటనలో భా గంగా శనివారం స్థానిక ఇస్కాన్ సిటీ, మా గుంట లేఔట్ అండర్ బ్రిడ్జి, జనార్దన్ రెడ్డి కాలనీలలో అధికారులతో కలిసి పర్యటిం చా రు.ఆయా ప్రాంతాల్లోని రోడ్డు ఆక్రమణ నిర్మా ణాలను పరిశీలించి సర్వేయర్ ద్వారా మార్జిన్ మార్కింగ్ చేయించాలని ఆదేశించారు. రోడ్డు ఆక్రమణల నిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా టిడ్కో గృహాలు కేటాయించే అవకాశాలను పరిశీలిస్తామని కమిషనర్ వెల్లడించారు. రోడ్డు ఆక్రమణల నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు గతంలో ఏవైనా మంజూరు చేసి ఉన్నారా అన్న విషయంపై వివరాలను తెలుసుకునేందుకు వారి వద్ద నుంచి ఆధార్ కార్డులను సేకరించాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. స్థానిక జనార్దన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో ప్రధాన మార్గానికి సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలన్న స్థానికుల విజ్ఞప్తి మేరకు నేషనల్ అధికారులతో కలిసి ప్రణాళికలను పరిశీలిస్తామని కమిషనర్ వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌ను సత్కరించిన ఆర్యవైశ్యనాయకులు

నెల్లూరు,డిసెంబరు27 ప్రభాతవార్త-విద్య ఇటీవల నూతనంగా నెల్లూరు ముస్సిపల్ కార్పోరేషన్ ఇన్‌చార్జ్ మేయర్‌గా బాధ్యలు స్వీకరించిన తెలుగుదేశం పార్టీ నేత పోలు బోయిన రూప్‌కుమార్‌యాదవ్‌ను శని వారం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రధానకార్యదర్శి శేగు షణ్ముఖరావు ఆధ్వ ర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆర్యవైశ్య నాయకులు రూప్‌కుమార్‌యాదవ్‌ను కన్యాకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ధనల క్ష్మీ అలంకారంలో అమ్మవారికి అలకంరించిన రూపాయి బిళ్లలతో తయారుచేసిన మాలలను వేసి, శాలువాలు కప్పి పుష్పగుచ్చాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శేగు షణ్ముఖరావు మాట్లాడుతు రూప్‌కుమార్‌కు ఆ అమ్మవారి ఆశీస్సులతోపాటూ సాయినాధుని ఆశీస్సులు కూడా ఉండాలని, భవిష్యత్‌లో ఆయన మరిన్న ఉన్నత పదువులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యమహాసభ ఈసీ సభ్యులు భవనాసి సురేష్, గుర్రం ప్రసాధ్, ఆర్బన్‌ఆర్యవైశ్యసంఘం కార్యదిర్శ కోటా సత్యనారాయణ, కోశాధికారి సోమిశెట్టి రమేష్, మునగా గిరిజారావు, నరసింహరావు, శేషగిరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

శనివారం ఆదాయం రూ.9.17లక్షలు

వలేటివారిపాలెం డిసెంబరు 27 , ప్రభాతవార్త మండలంలోని మాలకొండ నందలి శ్రీమా ల్యాద్రి లక్ష్మీనరసిం హస్వా మివారిని శనివారం పలువురు భక్తులు దర్శించారు.తద్వారా స్వా మివారికి రూ.9,17,554లు మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ శంకర్,నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్ర సాదాలు అందచేశారు.అష్టోత్తర పూజల వలన రూ.8,050, కుంకుమార్చన పూజల ద్వారా రూ.22,160 లు,వివాహాల వలన రూ.2000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.27,850లు,వాహనపూజల వలన రూ.2,680లు,ప్రత్యేకదర్శనం రూ.2,64,100లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.700లు, రూముల అద్దెలు రూ.32,150లు,కవర్లు అమ్మకం వలనరూ.9,400లు,అన్నదానం నిమిత్తం రూ.2,48,183లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2, 15,065లు,విరాళాలు వలన రూ.85,216లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ డీప్యూటీ కమీషనర్ ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ సిబ్బంది కె.మోహన్‌రావు, మధుసూదన్‌రావులు భక్తుల ఏర్పాట్లును పర్యవేక్షించారు.

కావలిలో మెడికవర్ కార్పొరేట్ వైద్యసేవలు

- హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ జి.రంజిత్‌రెడ్డి వెల్లడి

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త -వైద్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కావలిలో తమ సేవలను విస్తరిం చిందని నెలలో15 రోజుల పాటు కావలిలో స్పెషలిస్టు వైద్యులు కావలికి వచ్చి వైద్య సేవలు అందిం చనున్నట్లు మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ జి.రంజిత్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని స్థానిక జర్నలిస్టు క్లబ్‌నందు డాక్టర్ కౌశిక్‌రెడ్డి(పర్మనాలజిస్ట్) డాక్టర్ జయరాం(కార్డియాలజిస్ట్)లతో కలిసి శనివారం మీడియా సమావేశంనిర్వహించి మాట్లాడారు. నెల్లూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండానే పట్టణ, గ్రామీణ ప్రాంత రోగులకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. నిపుణులైన సూపర్ స్పెషాలిటీ వైద్యులచే ప్రతి నెలలో సోమవారం, గురువారం, శనివారాలలో కావలిలోని ఉమాచంద్ హాస్పిటల్, రవికాంత్ హాస్పిటల్, భాను ప్రకాష్ హాస్పిటల్, అల్తాన్ హాస్పిటల్, చంద్రశేఖర్ క్లినిక్‌లలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాలకు ప్రయాణించి వైద్యం చేయించుకోవడం రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా, శారీరకంగా భారంగా మారుతుందని దీనిని దృష్టిలో ఉంచుకుని, నెల్లూరు మెడికవర్ ఆసుపత్రికి చెందిన అనుభవజ్ఞులైన వైద్యులను కావలికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. కావలితో పాటు కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు తదితర ఆంతాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానికంగా ప్రాథమిక, మెరుగైన చికిత్సలు అందిస్తూనే, ఒక వేళ అత్యవసర పరిస్థితి ఏర్పడితే అన్ని వసతులతో కూడిన నెల్లూరు మెడికవర్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్కువ ఖర్చుతో కూడిన ఈ కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలు వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పీఎన్‌జి ధరలను తిగ్గించిన ధింక్ గ్యాస్ సంస్థ

నెల్లూరు,డిసెంబరు27 ప్రభాతవార్త-విద్య పెట్రోలియం , సహజవాయువు నియంత్రణ బోర్డు(పీఎన్‌జీఆర్‌బీ) ఏకీకృత టారీఫ్‌ను సవరించిన నేపద్యంలో నగరంలో ధింక్‌గ్యాస్ ధరలను కూడా తగ్గించటం జరిగిందని ధింక్‌గ్యాస్ చీఫ్ మార్కెటింగ్ అండ్ కమర్షియల్ అధికారి బాలకృష్ణన్ తెలిపారు. శనివారం నగరంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సవరించిన ధరలు జనవరి 1 , 2026 నుండి అమలులోకి వస్తాయన్నారు. సవరించిన టారీఫ్ ప్రకారం పైపుల ద్వారా గృహ వినియోగదారులకు సరఫరా చేసే సహజవాయువు ధరను రూ.4 తగ్గనుందని, దీంతో రూ.47స్టాండర్డ్ క్యూబిక్ మీటర్‌కు చేరిందన్నారు. తగ్గిన దరలు గృహ వినియోగదారుల పొదుపును మెరుగుపరుస్తాయన్నారు. రోజువారీ వంటరకు ఆర్థికంగా మరింత మద్దతు ఇచ్చినట్లు అవుతుందన్నారు. మెరుగైన ఇంధన ఆర్థిక వ్యవస్థతో సీఎన్‌జి ధరల్లో దాదాపు 5నుండి 6శాతం ఆదాకు తోడ్పడుతుందని తెలిపారు. ఇంతర ఇంధనాలతో పోల్చితే తమ సంస్థ ఓ నమ్మకమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ, వాణిజ్య ఆపరేటర్లతో సహా సిఎన్‌జీ వినియోగదారులకు తగ్గిన దరలు అందుబాటులోకి వస్తాయన్నారు. అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వసాయి కళాశాలల్లో ఫేరవల్‌డే వేడుకలు

నెల్లూరు,డిసెంబరు27 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలోని విశ్వ సాయి జూనియర్ కళాశాలలో శనివారం ఫేర్ వల్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశ్వ సాయి విద్యాసంస్థల డైరెక్టర్ వై.శివసంకేత్ పాల్గొని మాట్లాడారు. అందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శికరాలకు చేరుకోవాలని కోరా రు. కళాశాలలు చదువుతోటూ ఎన్నో మధు రానుభూతులను, జ్ఞాపకాలను అందింస్తుంద న్నారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ ఎంతో అవసరమని, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాల జోలికి వెల్లకుండా తల్లిదండ్రుల కలలను సాకారం చేయ్యాలన్నారు. అంనంతరం విద్యార్థులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అయ్యప్పరెడ్డి, డిజిఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మేల్యే దగుమాటికి ధన్యవాదాలు తెలిపిన తటవర్తి

కావలి,డిసెంబరు27ప్రభాతవార్త కావలి ఎమ్మేల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి ఆశీ స్సులతో నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతి నిధిగా నియమితులైన అర్యవైశ్య సంఘం ఆ ధ్యక్షులు తటవర్తి రమేష్ శనివారం ఎమ్మేల్యే నివాసంలో ఎమ్మేల్యే దగుమాటిని మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఎమ్మేల్యే మాట్లాడుతూ తటవర్తి రమేష్‌కు అప్పగించిన భాద్యత ఎంతో కీల కమని పార్టీ అధికార ప్రతినిధిగా ప్రజలతో నిరంతరం మమేకమై, పార్టీ అశయాలను సృష్టంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. తటవర్తి రమేష్ మాట్లాడుతూ పార్టీ తనపై వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సిఎం నారా చంద్రబాబు నాయుడు, మం త్రి నారా లోకేష్ బాబు, కావలి ఎమ్మేల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్థంగా తీసుకెల్లేందుకు అంకితబావంతో పని చేస్తానని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అర్యవైశ్యులకు సంబందించిన కలం కౌంటర్ నూతన క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్య సంఘం నాయకులు, కూటమి పార్టీ నాయకులు వున్నారు.

గిన్నిస్ రికార్డులో సంయుక్త నృత్య కళానిలయం విద్యార్థులు

కావలి,డిసెంబరు27ప్రభాతవార్త హైదరాబాద్ గచ్చి బౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం కూచిపూడి కళా వైభవం 2 పేరు మీద 6 వేలకు పైగా కూచిపూడి కళాకారులతో బృంద నృత్య ప్రధ ర్శనలతో కావలి పట్టణంలో కోనసా గుతున్న సంయుక్త నృత్య కళా నిల యం నుంచి నాట్య గురువు గంగప ట్నం లిఖిత, ఆమె శిష్యులు జి. ఖ్యాతీ, పామూరు మోక్షిక సాయి, పామూరు సుగాత్రిక సాయి, సిహెచ్ శివతనుశ్రీ, ఈతముక్కల క్రిష్ణప్రియ, యు.తన్విక, పి. హన్విక, పి. రుత్విక, డి.నేహాంజలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ కళా వైభవం 2 బృంద నాట్యంలో తమ యొక్క విద్యార్థులు పాల్గొని నృత్య ప్రదర్శన చేశారని తెలియచేశారు. ఈ బృంద నాట్య ప్రదర్శనకు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం, అందులో తమ యొక్క విద్యార్థుల పేర్లు నమోదు కావడం తనకెంతో ఆనందంగా వుందన్నారు. ఈ చక్కని అవకాశాన్ని తమకు కల్పించిన భారత్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ లలితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.

కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

పెంచలకోన(రాపూరు),డిసెంబరు27ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేద పండితులు,వేద మంత్రోచ్చరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు స హస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూ పరిడెంట్ పాలవల్లి లక్ష్మీనారాయణ,సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులుపర్యవేక్షిం చారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశిస్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి నిర్వహించారు.

కలెక్టర్‌చే ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 27, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా ల్యాబ్ టెక్నీ షియన్ అసోసియేషన్" నూతన సం వత్సర క్యాలెండర్ 2026ను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆవిష్క రించారు. జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అ ధ్యక్షులు రాజేష్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ రసూల్ సాహెబ్, కోశాధికారి షఫీ, ఆనంద్, వినయ్, నరేంద్ర, రాజేష్, హేమంత్, వెంకట నర్సయ్య తదితర ల్యాబ్ టెక్నీషియన్ మిత్రులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జీ మోయర్ రూప్ కుమార్‌చే ఏపిజిఈఏ సిటీ యూనిట్ క్యాలెండర్ ఆవిష్కర

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 27, ప్రభాతవార్త ఏపిజిఈఏ నెల్లూరు సిటీ యూనిట్ 2026 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌లను ఇంచార్జి మోయర్ రూప్ కుమార్ యాదవ్ సేనివారం వారి చాంబర్ నందు ఆవిష్కరించారు. అత్యంత ఘనంగా జరిగిన ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపిజిఈఏ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బి సుధాకరరెడ్డి, నెల్లూరు సిటీ అధ్యక్షులు బి కిరణ్ కుమార్,కార్యదర్శి వి.ఫనీంద్ర బాబు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు వరప్రసాద్, జి వెంకటేశ్వర్లు డివి సుబ్బయ్య, షఫీ ఉల్లా, వీరేంద్ర ఎస్‌బి భవాని ఇంకా ఇతర కార్యవర్గ సభ్యులు, పలువురు ఉద్యోగులు హాజరయ్యారు.

జీఎస్టీ తగ్గుదలతో స్వల్పంగా పెరిగిన ఎరువుల ధరలు పి.సత్యవాణి

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి సరుకుల ధరలు పెరిగినందున యూరియా, డీఏపీ ఎరువుల ధరలు స్వల్పంగా పెరిగాయని, మిగిలినకాంప్లెక్స్ ఎరువులు కొంత మేరకు ధరలు పెరిగినట్లు జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభు త్వం జీఎస్టీ తగ్గించినందున కాంప్లెక్స్ ఎరువులు 28:28:0, 10:2 6:26, 20:20:0:13, 14:35:14, 16:20:13, పొటాష్ గత ధరల కంటే అతి స్వల్ప వ్యత్యాసంతో పెరుగుదల ఉందని చెప్పా రు. రైతులు అధిక మోతాదులో వినియోగించే యూరియా, డీఏపీ ఎరువుల ధరల్లో ఎటువంటి మార్పు జరగకుండా రైతులకు లబ్ది చేకూరేలా ప్రభుత్వం 1.92 లక్షల కోట్ల ఆయితీ ఇస్తున్న విషయాన్ని గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని వెల్లడించారు.

సింహపురి ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆకట్టుకున్న అకాడమిక్ ఎడ్యుకేషన్ ఫెయిర్

తోటపల్లి గూడూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త మండ లంలోని పేడూరులో ఉన్న సింహపురి ఇంటర్నేషనల్ సీబీ ఎస్ఈ పాఠశాలలో శని వారం నిర్వహించిన అకాడమిక్ ఎడ్యుకేషన్ ఫెయిర్ విద్యా ర్థుల ప్రతిభకు అద్దం పట్టింది. ఈ విద్యా ప్రదర్శనలో పీ.పీ-2 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు స్వయంగా తయారుచేసిన వివిధ ప్రయోగాత్మక ప్రాజెక్టులు తల్లిదండ్రులు, స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అన్ని పాఠ్యాం శాలకు అనుగుణంగా రూపొం దించిన ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలను చక్కగా ప్రదర్శించారు. గత ఐదు సంవత్సరాలుగా అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ, నేడు సుమారు 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న ఈ పాఠశాల, తక్కువ ఫీజుతో అన్ని మౌలిక వసతులు అందిస్తూ తల్లిదండ్రుల విశ్వాసాన్ని సంపాదించుకుంటోంది. అర్హత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరగడంతో, సింహపురి ఇంటర్నేషనల్ పాఠశాలకు మంచి గుర్తింపు లభిస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పి. శివకుమార్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పాత్రికే యులతో మాట్లాడుతూ, విద్యార్థులు ప్రస్తుత పరిస్థి తులు, భవిష్యత్తులో ఎదుర్కొనే సవాళ్లను అవగాహన చేసుకునేలా శాస్త్రీయ దృక్పథంతో ప్రాజెక్టులను రూపకల్పన చేశామని తెలిపారు. రోబో పనిచేసే విధానాన్ని విద్యార్థులు ప్రయోగాత్మకంగా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు కూడా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను విజయవంతం చేసిన ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్‌కు బలమైన పునాదిని వేస్తూ, అన్ని వసతులతో చక్కగా చూసుకునే సింహపురి ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం ఆదర్శంగా నిలుస్తోందని తల్లిదండ్రులు ప్రశంసించారు

హెల్మెట్ ధారణపై స్వయంగా అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 27, ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని కేవీఆర్ పెట్రోల్ బంకు సమీపంలో జిల్లా యస్‌పి అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో, అడిషనల్ యస్‌పి(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో రోడ్డు సేఫ్టీ లో భాగంగా హెల్మెట్ దారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలను ఉద్దేశించి హెల్మెట్ దారణ ఆవశ్యకత, స్పీడ్ డ్రైవింగ్, మైనర్స్ రైడింగ్, ట్రిపుల్ రైడింగ్ మొదలగు ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, వాటి వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించి, ఎవరైతే హెల్మెట్ ధరించి బైక్ రైడింగ్ చేస్తున్న వారికీ గులాబీ పూలు అందించి అభినందనలు తెలిపారు. అదే విధంగా హెల్మెట్ లేకుండా బైకు నడుపుతున్న వారికీ హెల్మెట్ అందించి తప్పనిసరిగా బైక్ రైడింగ్ సమయంలో హెల్మెట్ ధారణ తప్పనిసరి అని చూచించారు. హెల్మెట్‌ను శిరోధార్యంగా భావించి ధరిస్తే ప